జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న ప్రజాజ్యోతి జాతీయ దినపత్రికకు నిజామాబాద్ జిల్లావ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

సంప్రదించవలసిన నెంబర్లు
9493175631, 9908327950
7989694528, 9440231967

జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం- ప్రజల కోసం
నిజామాబాద్
మంగళవారం, 2, జులై 2024
2 పేజీలు



## లిఫ్ట్‌కు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే, జడ్పి చైర్మెన్



2లో..

# బాబ్లీ గేట్ల ఎత్తివేత





రెంజల్ ప్రజా జ్యోతి జులై 01 : మహారాష్ట్ర సరిహద్దులోని బాబ్లీ గేట్లను ఎత్తివేశారు. సోమవారం తెలంగాణ– మహారాష్ట్ర అధికారుల సమక్షంలో గేట్లను ఎత్తి దిగువకు నీరును విడుదల చేశారు. కేంద్రం జన వనరుల సంఘ ఒప్పందం, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జులై 1న నీటిని విడుదల చేసి అక్టోబర్ 28వ తేదీ వరకు గేట్లను తెరిచి ఉంచాలని ఒప్పందం మేరకు బాబ్లీ 14 గేట్లను తెరిచి నీటిని విడుదల చేశారు. అక్టోబర్ 29 తర్వాత గేట్లను ఇరు రాష్ట్రాల ఒప్పంద మేరకు మూసివేస్తారు. దిగువకు నీటిని విడుదల చేయడంతో నిజామాబాద్ జిల్లాలోని కందకుర్తి త్రివేణి సంగమ గోదావరి వద్ద జలకళ సంతరించుకుంది. దిగువ ప్రాంతమైనటువంటి శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టులోకి వరద నీరు చేరుకుంటుంది.

# సీజనల్ వ్యాధులపై అవగాహన



**రెంజల్ ప్రజా జ్యోతి జూలై 01 :**
వర్షాకాలంలో ప్రభావితమయ్యే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ ప్రమోదిత సూచించారు. సోమవారం రెంజల్ మండలంలోని కూనేపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కాచి వడపోసిన నీటిని త్రాగాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, దోమలు వృద్ధి చెందే అవకాశాలు ఉంటాయి ఇంటి పరిసరాలలో నీటి గుంటలు ఉండకుండా చూసుకోవాలని, దోమతెరలు వాడాలని, దోమల ద్వారా మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వచ్చే అవకాశాలు ఉంటాయి. ప్రస్తుతము జులై నెలలోడెంగ్యూ మాసోత్సవం కొనసాగుతుంది, డెంగ్యూ అత్యంత ప్రమాదకరమైనది, ఎడీస్ ఈజిప్ట్ చెందిన దోమ మంచినీటిలో పెరుగుతుంది. కాబట్టి ఇంటి చుట్టుపట్ల నీటి నిల్వ ఉండకుండా చూసుకోవాలి, దోమ పుట్టకుండా కుట్టకుండా జాగ్రత్తపడాలి, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారి రవీందర్, ప్రధానోపాధ్యారాలు, ఆరోగ్య కార్యకర్త భాగ్య, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# లిఫ్ట్ కు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే,జడ్పి చైర్మెన్

**మాక్లూర్,ప్రజాజ్యోతి,జూలై 01**





మాక్లూర్ మండలంలోని లక్మాపూర్,దర్మోర శివారులో గల లిఫ్ట్ కు ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డీ,జిల్లా పరిషత్ చైర్మెన్ విఠల్ రావు సోమవారం శంకుస్థాపన చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డీ మాట్లాడుతూ జడ్పి చైర్మెన్ విఠల్ రావు కృషి వల్లే రెండు గ్రామాల ఆయకట్టు రైతులకు మేలు జరుగుతుందని అన్నారు.ఎన్నో ఏళ్లుగా వేచి చూస్తున్న లిఫ్ట్ పనులు తుది దశకు చేరుకోవడం సంతోషదాయమన్నారు.అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఉత్తర తెలంగాణకు నిధులు ఇవ్వకుండా అన్యాయం చేస్తుందని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్ ఫైలెట్ ప్రాజెక్టు ఇవ్వాలని కోరగా సంక్షన్ చేస్తామని చెప్పి చివరి క్షణాల్లో ఆర్మూర్ నియోజకవర్గానికి కాకుండా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మధిర నియోజకవర్గానికి తరలించడం బాధ కలిగించిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.నా ఆర్మూర్ నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్ ఫైలెట్ ప్రాజెక్టు ఇవ్వకపోతే నిరహార దీక్ష చేస్తానని తెలిపారు.పార్టీలకు అతీతంగా ఆర్మూర్ నియోజకవర్గ ప్రజలు నిరహార దీక్షకు రావాలని ఎమ్మెల్యే తెలిపారు.అప్పులు మాకు అభివృద్ధి మీక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటూ ఎమ్మెల్యే పైడి కాంగ్రెస్ ప్రభుతంపై విరుచుక పడ్డారు.అలాగే రాష్ట్ర ప్రధాన కార్యదర్శిని కలిసి ఇప్పటి వరకు ఏ ఏ మంత్రి ఎన్నెన్ని నిధులు తీసుకున్నారో లెక్కలు చెప్పాలని కోరానన్నారు.నాకు పార్టీలు ముఖ్యం కాదు అభివృద్ధి ముఖ్యమని ఎమ్మెల్యే తెలిపారు.అనంతరం జిల్లా పరిషత్ చైర్మెన్ విఠల్ రావు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా వేచి చూస్తున్న లిఫ్ట్ పనులు చివరి దశకు వచ్చాయన్నారు.రెండు గ్రామాల రైతులకు ఎంతో మేలు కలుగుతుందని ఆయన అన్నారు.మాజీ ముఖ్యమంత్రి కృషి వల్లే లిఫ్ట్ కు 11.70 కోట్లు మంజూరు అయ్యాయన్నారు.నా పదవి కాలం ముగిస్తున్నందున మిగతా పనులు పూర్తి అయ్యే విధంగా చూడాలని ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డీ కీ తెలిపారు.లిఫ్ట్ కీ వీరలేశ్వర పేరు పెట్టాలని జడ్పి చైర్మెన్ ఎమ్మెల్యేకు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీలు పూజిత,పురుషోత్తం రావు,విండో చైర్మెన్ అశోక్,మాజీ జడ్పీటీసీ పీర్ సింగ్,బీజేపి అధ్యక్షుడు సురేశ్,కాంగ్రెస్ అధ్యక్షుడు రవి ప్రకాష్,మాజీ మున్సిపల్ చైర్మెన్ కాంచెట్టి గంగాధర్,మాజీ సర్పంచులు రమణ రావు,శ్యామ్ రావు, సంపత్,గంగోని సంతోష్,గంగారెడ్డి,రాజు,మహేష్,తహశీల్దార్ షబ్బీర్, ఎంపిడిఓ క్రాంతి,ఇరిగేషన్ ఎస్ఈ యశస్వి, ఇరిగేషన్ ఈఈ భాను ప్రకాష్,ఇరిగేషన్ ఏఈ దివ్య భారతి,రైతులు కృష్ణారావు, ప్రమోద్, రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాలు కోల్పోయే విధంగా విద్యార్థులు ఉద్యమాలు చేయవద్దు

**తెలంగాణ జన సమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం**

**జూలై 1 ప్రజా జ్యోతి నిజామాబాద్ (ప్రతినిధి):**




విద్యార్థులు నిరుద్యోగులు ఉద్యోగ సమస్య పట్ల ఉద్యమాలు చేయాలి తప్ప ప్రాణాలు కోల్పోయే విధంగా ఉద్యమాలు చేయవద్దని జన సమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం అన్నారు.సోమవారం తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక ఆధ్వర్యంలో నగరం లోని న్యూ అంబేద్కర్ భవనంలో టివియువి అకాడమీ ఎక్స్ లెన్స్ అవార్డుల ప్రధానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టివియువి ఇంటర్ లో అధిక మార్కులు సాధించి,ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సన్మానం చేశారు. అకాడమీ ఎక్స్ లెన్స్ అవార్డుల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ జన సమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం హాజరై మాట్లాడుతు..... జిల్లా వ్యాప్తంగా కళాశాల్లలో టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు 4 సంవత్సరాలు గా టివియువి విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో బహుమతుల ప్రధానం నిర్వహిస్తున్నారని, ఇంటర్ ఫలితాల్లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.జిల్లా నుంచి రాష్ట్రంలో నెం-1 ర్యాంకు సాధించిన అంకిత అనే విద్యార్థినిని అభినందించారు. జీవితంలో చదువు మధ్యలో ఆగిపోవద్దని, ప్రయాణంలో ఇంటర్ విద్య మొదటి అడుగని అన్నారు. ప్రతి సంవత్సరం ఉన్నత చదువుల్లో ఇలాంటి అవార్డులను తీసుకోవాలని ఆయన కోరారు. నిరుద్యోగ సమస్యల కోసం విద్యార్థులు ఉద్యమాలు చెయ్యాలి తప్ప ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయే విధంగా ఉద్యమాలు చేయ్యవద్దని , నిరుద్యోగ సమస్యల కోసం ఆమరణ నిరాహారదీక్ష చెస్తున్న మోతిలాల్ దీక్ష విరమణ చేయ్యాలని కోరారు.సమస్యల పరిష్కారానికి తాను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని చెప్పారు. అలాగే తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ... ముదిరాజ్ విద్యార్థులు లక్ష్యాలతో చదివితే విజయం మి సొంతం అవుతుందని అన్నారు.డి.ఐ.ఇ.ఓ రవికుమార్ అవార్డులు తిసుకున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ హాస్పిటల్ సుపరిండెట్ ప్రతిమారాజ్ మాట్లాడుతూ.... మహిళలు జిల్లాలో అధికంగా టాపర్లుగా నిలిచారని అన్నారు. విద్యార్థుల చదువు మధ్యలో డ్రగ్స్ మహమ్మారి చొరబడిందని,దానితో జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సినియర్ అడ్వకెట్ ఆశ నారయణ , టిజెయస్ జిల్లా ఇంఛార్జి లక్ష్మణ్ యాదవ్ టివియువి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లాల్ సింగ్, టివియువి జిల్లా ఇంఛార్జి నవీన్, టివియువి జిల్లా కన్వీనర్ అజయ్, సుభాష్ సన్నీ,అజయ్ తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# అంత్యక్రియలకు ఆర్థిక చేయూత

కోటగిరి మండల కేంద్రంలో మృతుని కుటుంబానికి తెల్ల రవికుమార్ యువసేన ఆధ్వర్యంలో ఆర్థిక చేయూతను అందించారు మండల కేంద్రంలోని బీసీ కాలనీకి చెందిన జల్లా సాయిలు అనే వ్యక్తి ఫిట్స్ తో మృతి చెందాడు ఈ విషయం తెలుసుకున్న తెల్ల రవికుమార్ యువసేన సభ్యులు మృతుని ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు అంత్యక్రియల కోసం ఆర్థిక సహాయాన్ని నగదు రూపంలో అందజేశారు ఈ కార్యక్రమంలో తెల్ల రవికుమార్ యువసేన నిర్వాహకులు తెల్ల రవికుమార్ సభ్యులు కప్ప సంతోష్, వినోద్ పటేల్ ,పప్పుల యోగేష్ ,దామరంచ సంతోష్ ,కుల పెద్దలు కాలనీవాసులు హనుమాన్లు, కిష్టయ్య, రాజు, ఆనంద్ ,బ్రహ్మం, శ్రీనివాస్ గౌడ్ ,రాజా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్యులు ప్రజలకు చేస్తున్న సేవలు మరువలేనివి

**లయన్స్ క్లబ్ ప్రతినిధులు**

**బోధన్,జూలై 01(ప్రజాజ్యోతి) :**




ప్రజలకు వైద్యులు చేస్తున్న సేవలు మరువలేనివని లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ ప్రతినిధులు కొనియాడారు. జాతీయ వైద్య దినోత్సవం పురస్కరించుకొని సోమవారం బోధన్ లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో వైద్య దినోత్సవం సందర్భంగా వైద్యులకు సన్మానించారు. ఈ సంధర్భంగా లయన్స్ ప్రతినిధులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో కూడ వైద్య సేవలు అందుతున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో కంటి ఆసుపత్రి వ్యవస్థాపకులు బస్వేశ్వర్ రావు, చైర్మన్ నరసింహ రెడ్డి,మాజీ డిస్ట్రిక్ట్ క్యాబినెట్ సెక్రటరీ శ్రీనివాస్ రావు,మాజీ కోశాధికారి కొడాలి కిషోర్ కుమార్, డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ శ్యామ్ సుందర్ పహడే,లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ అద్యక్షులు నాగేశ్వర్ రావు,కార్యదర్శి ఉమేష్ షిండే,కోశాదికారి సురేంద్ర చౌదరి తదితరులు పాల్గోన్నారు.

# ఐక్య విద్యార్థి సంఘాల ఆద్వర్యంలో రాజ్ భవన్ ముట్టడి

**బోధన్,జూలై 01(ప్రజా జ్యోతి) :**

నీట్ పరీక్షను రద్దు చేయాలని ఐక్య విద్యార్థి సంఘాలు తలపెట్టిన రాజ్ భవన్ ముట్టడికి సోమవారం బోధన్ డివిజన్ ఏ ఐ పి ఎస్ యూ కార్యదర్శి సాయికుమార్ హాజరయ్యారని ఒక ప్రకటనలో తెలిపారు. నీట్ పరీక్ష లికేజికి భాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేసారు.ఈనెల 8 న సుప్రీం కోర్టు ఇచ్చే తీర్పు కేంద్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పే విధంగా ఉండాలని ఆశిస్తున్నాము. నీట్ పరీక్ష వ్రాసిన 24 లక్షల మంది విద్యార్థులకు న్యాయం జరిగే వరకు పోరాటాలు చేస్తామని వెల్లడించారు.

